# ఐదు గంటల కరెంట్‌కు అరిగోస

- నీళ్లున్నా.. కరెంట్ లేకనే పంట ఎండింది
- కాంగ్రెస్ వల్ల పైసా ఫాయిదా లేదు
- కర్ణాటకలో మక్కజొన్న రైతుల విలవిల
- ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు

*'మేము అన్నీ ఇస్తున్నాం.. వచ్చి చూడండని' కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలంగాణ ప్రభుత్వానికి సవాల్ విసురుతున్నారు. కానీ కర్ణాటకలో రైతులు ఎంతటి క్షోభ అనుభవిస్తున్నారో, కరెంట్ కోసం ఎన్ని పడరాని పాట్లు పడుతున్నారో ఆయన తమ గ్రామాలకు వచ్చి చూస్తే తెలుస్తుందని కొప్పాల్ తాలుకా బెట్టిగేరి, బిసరల్లి, గదర్ జిల్లా భద్రాపూర్, హర్లాపూర్ రైతులు పేర్కొన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా ఏ రీతిగా సాగుతున్నదో తమ వద్దకు వస్తే వివరిస్తామని అన్నారు. తమ పరిస్థితి ఏమిటో ఇక్కడికి వచ్చి చూడాల్సింది తెలంగాణ ప్రభుత్వం కాదు.. కర్ణాటక సర్కార్ అని అంటున్నారు.*

*– (కర్ణాటక నుంచి నమస్తే తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి వెల్జాల చంద్రశేఖర్)*

కర్ణాటక, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): 'కాంగ్రెస్ ఇంద మోస ఓగిద్దవే.. నమ్గ లాభ ఇల్లరి' (కాంగ్రెస్ పార్టీ మమ్మల్ని మోసం చేసింది.. వారి వల్ల పైసా లాభం లేదు) అని కొప్పల్ జిల్లా కూళూరు గ్రామానికి చెందిన మక్కజొన్న రైతులు వాపోయారు. 'ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, కొప్పల్ ఎమ్మెల్యే రాఘవేంద్రప్ప ఇద్దరూ మా కులం వారే అయినప్పటికీ ఈ మాట అంటున్నామంటే మా పరిస్థితి అర్థం చేసుకోండి' అని ఆవేదన వ్యక్తంచేశారు. కూళూర్ గ్రామ శివారులో శరణప్ప అనే రైతు మూడు ఎకరాల విస్తీర్ణంలో సాగుచేసిన మక్కజొన్న పంటకు కంకిపట్టే దశలో విద్యుత్తు సమస్య తలెత్తింది. దీంతో ఎకరాకు రూ.25 వేల చొప్పున పెట్టుబడి పెడితే, ఇప్పుడు ఎకరాకు రూ. 5 వేలు కూడా వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తంచేశారు.

### మీ తోన.. కేసీఆర్ అన్నీ ఇస్తరంట

'కేసీఆర్ మీ తోన (తెలంగాణ) రైతులకు అన్నీ ఇస్తారంట కదా.. మావోళ్లు (రైతులు) చెబుతుంటే విన్నాను' అని రైతు తిప్పన్న అన్నారు. 'మీ లాగా అది ఇయ్యాలి ఇది ఇయ్యాలి అని ఏమీ కోరడం లేదు. ఒక్క కరెంట్ ఇస్తే అది చాలు' అని చెప్పారు. 'నిజం చెబుతున్నప్పా.. ఈ కాంగ్రెస్ వేస్ట్' అని తిప్పన్న పెదవి విరిచారు.

### విద్యుత్ కోతలు నిజమే: మంత్రి కేజే జార్జి

రాష్ట్రంలో కరెంట్ కోతలు నిజమేనని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి కేజే జార్జి ఆంగీకరించారు. ఈ మేరకు ఇటీవల ప్రకటన చేశారు. విద్యుత్తు ఉత్పాదన తగ్గడం వల్ల 1500 మెగావాట్ల కొరత తలెత్తిన మాట వాస్తవమేనని పేర్కొన్నారు. వ్యవసాయానికి ఐదు గంటల పాటు మూడు షిఫ్టులలో కరెంట్ సరఫరా చేస్తున్నట్టు వివరించారు. పంటలను కాపాడటానికి తీసుకునే చర్యలు విషయం కానీ, విద్యుత్తు కొరత నేపథ్యంలో బయటి నుంచి కొనుగోలు చేసే విషయంపైగానీ ఎందుకు మాట్లాడటం లేదని రైతులు ప్రశ్నిస్తున్నారు.

### ఉచిత కరెంట్ అంటూ ఉన్నది ఊడగొట్టారు : తిప్పన్న

'ఉచితం.. ఉచితమంటూ ఉన్న కరెంట్ ఊడగొట్టారు' అని రైతు తిప్పన్న మండిపడ్డారు. 'వ్యవసాయానికి మొదట ఏడు గంటల కరెంట్ ఇస్తామన్నారు. ఇప్పుడేమో ఐదు గంటలే అంటున్నారు. అది కూడా ఎప్పుడు ఉంటుందో.. ఎప్పుడు పోతుందో తెలియదు' అన్నారు. 'కాంగ్రెస్.. కాంగ్రెస్ అన్నారు కానీ, ఏమి లాభం? కరంటే ఇస్తలేదు..ఏం కాంగ్రెస్' అని ప్రశ్నించారు. రైతు నిలువునా నష్టపోయినా ప్రభుత్వం నయా పైసా సహాయం చేయదని చెప్పారు. తమకు ఏమి ఇవ్వకపోయినా ఫర్వాలేదు..కనీసం కరెంట్ ఇస్తే చాలు' అని మరో రైతు దేవప్ప అన్నారు.

### నీళ్లున్నాయి.. కరెంట్ లేదు: శరణప్ప

*వర్షాలు పడకపోవడం వల్ల విద్యుత్తు సమస్య వచ్చిందన్న ప్రభుత్వం వాదనను కొప్పల్ జిల్లా కూళూరు గ్రామానికి చెందిన మక్కజొన్న రైతులు ఖండించారు. 'ఎంతోమంది రైతులు ఇరగళ్లవాగు గట్టున మక్కజొన్న పంట సాగు చేసాం. వర్షాలు తగ్గినాక పరికేర్ డ్యామ్ నుంచి వాగులో పారే నీళ్లను కరెంట్ మోటర్ల ద్వారా ఎత్తిపోసుకొనేవారం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి చాలీచాలని కరెంట్ వల్ల వాగులో నీళ్లున్నా.. కరెంట్ లేకపోవడం వల్ల పంట ఎండ బెట్టుకోవాల్సి వస్తున్నద' అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండిపోతున్నాయి కాపాడాలని రైతులు నెత్తి, నోరు బదుకున్నా స్థానిక ఎమ్మెల్యే కానీ ప్రభుత్వం కానీ పట్టించుకోలేదని రైతులు శరణప్ప, తిప్పన్న, దేవప్ప మండిపడ్డారు. 'ఈ కాంగ్రెస్ వల్ల పైసా లాభం లేదని అంటున్నా.. ఇది నా మాట కాదు, అందరి మాట అదే' అని శరణప్ప వాపోయారు.*

# చంద్రబాబుకు బెయిల్

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుకు ఎట్టకేలకు బెయిల్ లభించింది. అనారోగ్య కారణాలతో బాబు బెయిల్ కోరగా ఏపీ హైకోర్టు 4 వారాల షరతులతో కూడిన బెయిల్ మంజూరుచేసింది. దీంతో గత 52 రోజులుగా జైలులో ఉన్న చంద్రబాబు మంగళవారం సాయంత్రం విడుదలయ్యారు. ఇద్దరి జామీను, లక్షరూపాయల పూచీకత్తుపై బెయిల్ మంజూరుచేసిన జడ్జి జస్టిస్ టీ మల్లికార్జున్‌రావు పలు షరతులను విధించారు. చంద్రబాబు తనకు ఇష్టం వచ్చిన దవాఖానలో సొంత ఖర్చులతో వైద్యం చేయించుకోవచ్చని తెలిపారు. కోర్టు విధించిన బెయిల్ షరతుల ప్రకారం చంద్రబాబు తన ఇంట్లో స్వేచ్ఛగా ఉండవచ్చు, చికిత్స కోసం దవాఖానకు వెళ్లవచ్చు. అయితే రాజకీయ సమావేశాల్లో కానీ, మీడియాతో కానీ, నాయకులతో కానీ సమావేశాలలో పాల్గొనరాదు. బెయిల్ గడువు ముగిసిన అనంతరం నవంబర్ 28న సాయంత్రం ఐదు గంటల లోపు జైలు సూపరింటెండెంట్ ముందు లొంగిపోవాలని ఆదేశించింది. సరెండర్ అయ్యే సమయంలో తన వైద్య చికిత్స సంబంధించిన వివరాలను చంద్రబాబు ఒక సీల్డ్ కవర్‌లో జైలు సూపరింటెండెంట్‌కు అందజేయాలని ఆదేశించింది. జైలు సూపరింటెండెంట్ ఆ కవర్‌ను ఏసీబీ కోర్టుకు అందజేస్తారని, సుప్రీంకోర్టులో చంద్రబాబు దాఖలుచేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌కు ఈ బెయిల్ అడ్డంకి కాదని న్యాయమూర్తి స్పష్టం చేశారు.

*జైలు నుంచి బయటకు వచ్చాక టీడీపీ శ్రేణులకు అభివాదం చేస్తున్న చంద్రబాబు*

### బీఆర్ఎస్‌కు ధన్యవాదాలు

చంద్రబాబు విడుదల సందర్భంగా ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రాజమండ్రి జైలు వద్దకు తరలివచ్చారు. టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే, సినీ నటుడు బాలకృష్ణ, నేతలు పయ్యావుల కేశవ్, చింతమనేని ప్రభాకర్, కంభంపాటి రామ్మోహన్‌రావు తదితరులు బాబుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చంద్రబాబు వారినుద్దేశించి మాట్లాడుతూ.. తన పట్ల తెలుగు ప్రజలు చూపించిన అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. తన అరెస్టును ఖండిస్తూ.. సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీకి, నేతలకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి నుంచి అమరావతి చేరుకొని, అక్కడి నుంచి బాబు హైదరాబాద్ వస్తారని తెలిసింది. చంద్రబాబుకు బెయిల్ లభించడం పట్ల రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హర్షం వ్యక్తం చేశారు.

# ఓ రైతన్న భగీరథ యత్నం

- పంటను కాపాడుకొనేందుకు పడరాని పాట్లు
- కర్ణాటకలో కరెంట్ కష్టాలు

(ప్రత్యేక ప్రతినిధి నమస్తే తెలంగాణ)

బెట్టిగేరి, అక్టోబర్ 30 (నమస్తే తెలంగాణ): చేతికొచ్చిన పంటను కాపాడుకొనేందుకు కర్ణాటక రైతులు ఎటువంటి పాట్లు పడుతున్నారో తెలిపేందుకు ఈ ఒక్క ఉదంతం చాలు. కొప్పాల్ తాలుకా బెట్టిగేరి గ్రామానికి వెళ్లే దారిలో (బిసిరల్లి) మారుతీరావు అనే రైతు కౌలుకు తీసుకున్న ఎకరం విస్తీర్ణంలో మిరప పంట వేశారు. కౌలు అద్దె రూ.20వేలు కాగా.. మరో 25వేలు ఖర్చు పెట్టి మందులు, ఎరువులు వేశారు. వర్షాలు పడే సమయంలో వేసిన మిరప పైర్లు ఆ తర్వాత నీరు లేకపోయినా మొక్కలు పెరిగాయి. కానీ గతవారం పది రోజుల నుంచి తడి అందకపోవడంతో మిరపపైరు ఎండిపోవడం మొదలైంది. ఇది చూసి తట్టుకోలేని మారుతిరావు..తన భూమికి యజమాని, రోడ్డుకు ఆవల పొలం ఉన్న ఔషదప్పను ఆశ్రయించాడు. పొలం వద్ద ఆయనకు గొట్టపు బావి ఉంది. అక్కడి నుంచి మిర్చి తోటకు పైపులు వేసుకొని నీరు పెడతానని, పంట అమ్మగా వచ్చే సొమ్ములో సగం ఇస్తానని ఒప్పందం చేసుకున్నాడు. 'నమస్తే తెలంగాణ' బృందం బెట్టిగేరి వెళ్తున్న సమయంలో మారుతీరావు, ఆయన తండ్రి ఫకీరప్ప ఒక పక్కన రోడ్డు తవ్వి పైపులు వేసి మట్టికప్పుతూ కనిపించారు. దీనిపై ఔషదప్పను కదిలిస్తే.. కరెంటు ఉంటేనే గొట్టపు బావి నుంచి నీరు తోడగలమని, కష్టపడి పైపులు వేసినా కరెంట్ ఉంటుందన్న గ్యారెంటీ లేదని చెప్పినా మారుతీరావు వినలేదని చెప్పారు. తన వద్ద బోరుబావి ఉన్నా మూడు ఎకరాలలో వేసిన జొన్న చేనును కాపాడుకోలేకపోయానని తెలిపారు. అయి నా ఆశ చావని మారూతిరావు తన భగీరథ ప్రయత్నం మానలేదని అన్నారు.

*తుంగభద్ర హై లెవల్ కెనాల్ కింద పంటలను కాపాడాలని కోరుతూ మంగళవారం బళ్లారిలో ఇరిగేషన్‌శాఖ చీఫ్ ఇంజినీర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న రైతులు*

### ఎగ్జిట్ పోల్స్‌పై ఈసీ నిషేధం

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల శాసనసభలకు నవంబరులో జరిగే ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించడంపై కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) మంగళవారం కీలక ఆదేశాలు ఇచ్చింది. నవంబర్ 7 నుంచి 30 వరకు ఎగ్జిట్ పోల్స్ నిర్వహణ, ప్రచురణ, ప్రచారాలపై నిషేధం విధించింది.


**దక్షిణ మధ్య రైల్వే**

www.scr.indianrailways.gov.in

ఇ-టెండరు ప్రకటన నం. 417/DRM/W/GNT తేదీ 30.10.2023

దిగువ తెలిపిన పనుల కొరకు దిగువ సంతకందారు 23.11.2023, 15.30 గంటల వరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం.01 టెండరు ID: 2616 Sr DEN/DEN: నార్త్, పని వివరణ: 1 సంవత్సర కాలానికి DEN/ నార్త్/సెక్షన్‌లో స్మార్ట్ రియల్ టైమ్ పొజిషన్ మరియు ఆటో PN సిస్టమ్ మెయింటెనెన్స్. సుమారు విలువ: రూ. 3049932/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 61000/-

క్ర.సం.02 టెండరు ID: 2617 Sr DEN/ DEN: నార్త్, పని వివరణ: SW(i): DEN/ నార్త్/ GNT క్రింద ADEN/NLDA పరిధిలో RUB ల వద్ద డ్రైనేజ్ సిస్టమ్స్, పంపింగ్ మరియు డీసిల్టింగ్‌కు మరమ్మతులు. SW(ii): 12నెలల కాలానికి DEN/ నార్త్/GNT సెక్షన్ క్రింద ADEN/NLDA పరిధిలో రైల్వే స్టాఫ్ క్వార్టర్లు, స్టేషన్లు, LC లు, ట్రాక్ మెషిన్లు మరియు గూడ్స్ షెడ్స్‌కు త్రాగునీటి సరఫరా కొరకు ప్రతిపాదన. సుమారు విలువ: రూ. 5973960/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 119500/-

క్ర.సం.03 టెండరు ID: 2618 Sr DEN/ DEN: నార్త్, పని వివరణ: SW(i): DEN/నార్త్/ GNT క్రింద ADEN/నార్త్/GNT పరిధిలో RUB ల వద్ద డ్రైనేజ్ సిస్టమ్స్, పంపింగ్ మరియు డీసిల్టింగ్‌కు మరమ్మతులు. SW(ii): 12నెలల కాలానికి DEN/ నార్త్/GNT సెక్షన్ క్రింద ADEN/నార్త్/GNT పరిధిలో రైల్వే స్టాఫ్ క్వార్టర్లు, స్టేషన్లు, LCలు, ట్రాక్ మెషిన్లు మరియు గూడ్స్ షెడ్స్‌కు త్రాగునీటి సరఫరా కొరకు ప్రతిపాదన. సుమారు విలువ: రూ. 5378254/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 107600/-

క్ర.సం.04 టెండరు ID: 2619 Sr DEN/ DEN: నార్త్, పని వివరణ: GNT-NDKD సెక్షన్‌లో LC నం. 19 వద్ద కాపలాగల లెవల్ క్రాసింగ్ స్థానంలో సబ్‌వే (RUB) ఏర్పాటు. సుమారు విలువ: రూ. 66470098/-, బిడ్ సెక్యూరిటీ: రూ. 482400/-

1) ఇ-బిడ్ల ఆన్‌లైన్ దాఖలుకు ఆఖరి తేది: 23.11.2023, 15.00 గం.వరకు. సవివరమైన సమాచారం కొరకు వెబ్‌సైట్ www.ireps.gov.in కు లాగాన్ చేయండి. 2) ఏదేని తదుపరి సమాచారం/సవరణ ఇపోర్టల్ www.ireps.gov.in ద్వారా తెలియజేయబడుతుంది.

డివిజినల్ రైల్వే మేనేజర్ (పనులు), గుంటూరు

టెండరు ప్రకటన నం. MED-RH/GTL Dhobhi-23-24-e-Tn-3, తేది: 30.10.2023

దిగువ పనుల కొరకు భారత రాష్ట్రపతి తరపున చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, దక్షిణ మధ్యరైల్వే, గుంతకల్ వారు 30.11.2023న 14.00 గంటల వరకు బహిరంగ టెండరు కోరుచున్నారు.

క్ర.సం.01 టెండరు నం.: MED-RH/GTL Dhobhi-23-24-e-Tn-3, తేది: 30.10.2023. పని వివరణ: 15 నెలలకు రైల్వే హాస్పిటల్, గుంతకల్‌లోని లినెన్ & క్లాత్స్ వాషింగ్. పని సుమారు విలువ: రూ. 4,26,063.00, బయానా : రూ. 8600/- కాలము: 15 నెలలు. టెండరు ఫారం ధర: NA.

ముగింపు తేది మరియు సమయం: 30.11.2023, 14.00 గం.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు https://www.ireps.gov.in కు లాగిన్ చేయవలెను. టెండరుకు ఏదేని సవరణ జారీచేయవలసినచో, ఆన్‌లైన్ ద్వారా మాత్రమే జారీచేయబడుతుంది.

చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, గుంతకల్

A1652

తదుపరి టెండరు నిబంధనలు/వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి


# రేవంత్ క్షమాపణ చెప్పాలి

- ఈఎన్సీ మురళీధర్‌పై వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
- వివిధ ఇంజినీర్ల సంఘాల డిమాండ్

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): సాగునీటి శాఖ ఈఎన్సీ మురళీధర్‌తో పాటు ఇంజినీర్లపై పీసీసీ అధ్యక్షుడు రేవంత్ చేసిన వ్యాఖ్యలను హైదరాబాద్ ఇంజినీర్స్ అసోసియేషన్, తెలంగాణ ఇరిగేషన్ గ్రాడ్యుయేట్స్ ఇంజినీర్స్ అసోసియేషన్, అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ సంఘాలు ఖండించాయి. ఇంజినీర్లకు రేవంత్ క్షమాపణ చెప్పాలని, మురళీధర్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని మంగళవారం ఆయా సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మేడిగడ్డ బరాజ్ 7వ బ్లాకులో మూడు పిల్లర్ల కుంగుబాటుపై రేవంత్ దురహంకారపూరితంగా ఈఎన్సీని, ఇంజినీర్లను కించపర్చడంపై మండిపడ్డారు.

### తెలిసీ తెలియని మాటలు

రేవంత్ సహా అనేకమంది మిడిమిడి జ్ఞానంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఇంజినీర్ల సంఘాల నేతలు మండిపడ్డారు. మేడిగడ్డ బరాజ్ సహా అన్ని కాంపొనెంట్ల డిజైన్లను దేశంలోనే పేరెన్నికగన్న సెంట్రల్ డిజైన్స్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లు రూపొందించారని తెలిపారు. దేశంలోనే నాణ్యతా ప్రమాణాలకు, నిర్మాణ సమర్థతకు మారుపేరుగా ఉన్న ఎల్ అండ్‌టీ సంస్థ బరాజ్‌ను నిర్మించిందని చెప్పారు. భవనాలకు వేసే పునాదులు, నదులకు అడ్డంగా ఇసుక నేలలపై నిర్మించే బరాజ్‌లకు సాంకేతికంగా చాలా తేడా ఉంటుందనే విషయాన్ని తెలుసుకోవాలని సూచించారు. నదీ గర్భంలో మార్పుల కారణంగానే ఈ ఘటన జరిగిందని స్పష్టం చేశారు. అది దుర్దృష్టకరమైనదేనని, కారణాలను అన్వేషించి పునరుద్ధరణ చర్యలు చేపడుతామని చెప్పారు. గంగానదిపై నిర్మించిన ఫరక్కా బరాజ్, గోదావరిపై నిర్మించిన సర్ ఆర్థర్ కాటన్ బరాజ్, కృష్ణా నదిపై నిర్మించిన ప్రకాశం బరాజ్ పిల్లర్లు గతంలో కుంగిపోగా, పునరుద్ధరించారని పేర్కొన్నారు.

### మొత్తం బరాజ్‌పై ప్రభావం ఉండదు

మేడిగడ్డ బరాజ్ బ్లాక్ 7లో జరిగిన పిల్లర్ల కుంగుబాటు ప్రభావం ఇతర బ్లాకుల మీద లేదని ఇంజినీర్ల సంఘాల నేతలు స్పష్టం చేశారు. మొత్తం బరాజ్ పనికిరాకుండా పోతుందన్న ప్రచారంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. పునరావాస పనులు బ్లాక్ 7లో మాత్రమే జరుగుతాయని స్పష్టంచేశారు. ముందు జాగ్రత్త చర్యగా అన్ని బ్లాకుల స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఈఎన్సీ ఆదేశాలు జారీచేశారన్నారు. అన్నారం, సుందిళ్ల, ఎల్లంపల్లి, మిడ్‌మానేరు, ఎల్ఎండీ, అన్నపూర్ణ, రంగనాయక, మల్లన్న, కొండపోచమ్మ, శ్రీరాంసాగర్‌లో పుష్కలంగా నీటి నిల్వలు ఉన్నాయని, ఇవి యాసంగి సాగునీరుతోపాటు వచ్చే వానకాలం వరకు తాగునీటి సరఫరాకు సరిపోతాయని వివరించారు.

# మిజోరంలో మెరిసేదెవరు?

**ఈశాన్య రాష్ట్రంలో ముక్కోణపు పోరు**

కాంగ్రెస్, ఎంఎన్ఎఫ్, జెడ్‌పీఎం మధ్య పోటీ

రాష్ట్రంలో మసకబారిన కాంగ్రెస్ ప్రభ

34 నుంచి 5 స్థానాలకు పడిపోయిన బలం

అధికారం నిలుపుకోవాలని ఎంఎన్ఎఫ్ పట్టుదల

కింగ్‌మేకర్‌గా అవతరించాలని జెడ్‌పీఎం ఆశలు



ఐజ్వాల్, అక్టోబర్ 31: ఈశాన్య రాష్ట్రం మిజోరంలో ముక్కోణపు పోటీ నెలకొన్నది. రాష్ట్రంలో ప్రధాన పార్టీలుగా అధికార మిజో నేషనల్ ఫ్రంట్(ఎంఎన్ఎఫ్), ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్, జోరం పీపుల్స్ మూవ్‌మెంట్(జెడ్‌పీఎం) ఉన్నాయి. 2018కు ముందు వరుసగా రెండుసార్లు అధికారం చెలాయించిన కాంగ్రెస్ రాష్ట్రంలో తన ప్రభ కోల్పోయింది. 2013లో 40కి గానూ 34 స్థానాల్లో గెలిచి అధికారం చేపట్టిన హస్తం పార్టీ.. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 5 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. ఓటు బ్యాంకు కూడా 44 శాతం నుంచి 29 శాతానికి పడిపోయింది. 2017లో ఏర్పాటైన జెడ్‌పీఎం 2018 ఎన్నికల్లో 8 స్థానాల్లో విజయ ఢంకా మోగించింది. ఇక ఎంఎన్ఎఫ్ 26 స్థానాల్లో గెలుపొంది అధికారం చేపట్టింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్ స్థానం కుంచించుకుపోయింది. మిజోరంలో విశేషం ఏంటంటే.. కేంద్రంలో మిత్రపక్షాలుగా ఉన్న బీజేపీ, ఎంఎన్ఎఫ్ పార్టీలు, రాష్ట్రంలో మాత్రం వేర్వేరుగా పోటీచేస్తున్నాయి. మరోవైపు, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన సీట్లు రాలేని పక్షంలో కింగ్‌మేకర్‌గానైనా అవతరించాలని జెడ్‌పీఎం ఆశిస్తున్నది.

### బీజేపీ వ్యతిరేకతపై ఆధారం

ఈ నెల 7న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎంఎన్ఎఫ్, జడ్‌పీఎం పార్టీలు జోరుగా ప్రచారం సాగిస్తున్న నేపథ్యంలో ఈసారి ఎలాగైనా మిజోరంలో అధికారం దక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నది. ఇందులో భాగంగా క్రిస్టియన్లు మెజార్టీగా ఉండే మిజోరంలో బీజేపీ హిందూత్వ నుంచి తామే రాష్ట్రానికి రక్షణ కల్పించగలమని ప్రచారం చేస్తున్నది. బీజేపీ విద్వేష రాజకీయాలకు తామే అడ్డుకట్ట వేయగలమని చెప్పుకోవడం ద్వారా అది రాష్ట్రంలో తమ అధికార పునరుద్ధరణకు సహకరిస్తుందని హస్తం పార్టీ నేతలు ఆశిస్తున్నారు. ఇదే సమయంలో పొరుగున ఉన్న బీజేపీ పాలిత మణిపూర్‌లో గత కొద్ది నెలలుగా నెలకొన్న సంక్షోభ పరిస్థితులను, రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడటంలో బీజేపీ సర్కార్ విఫలమైన విషయాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవాలనే ప్లాన్‌లో కాంగ్రెస్ ఉన్నది.

### కీలక అంశంగా మణిపూర్ సంక్షోభం

ఈ ఏడాది మే నుంచి మణిపూర్‌లో మైతీలు, కుకీ-జో కమ్యూనిటీ ప్రజల మధ్య ఘర్షణలు జరుగుతున్న విషయం తెలిసిందే. అక్కడ కుకీ ప్రజలు మైనార్టీలుగా ఉన్నారు. మణిపూర్‌లోని కుకీ-జో వర్గానికి చెందిన వారితో మిజోలకు జాతిపరమైన బంధం ఉన్నది. దీంతో మణిపూర్ ఘర్షణల వ్యవహారం మిజోరం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశం ఉన్నదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు మాట్లాడుతూ మణిపూర్ సంక్షోభంలో తమ సోదరులు పడుతున్న కష్టాలను మిజోరం ప్రజలు అనుభవిస్తున్నారని, ఈశాన్య రాష్ట్ర సామాజిక నిర్మాణాన్ని బీజేపీ ఎలా నాశనం చేస్తుందనే దానికి మణిపూర్ ఒక సందేశమని అన్నారు.

# కేంద్రానికి ఎన్జీటీ మొట్టికాయలు

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే తెలంగాణ): యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రం నిర్మాణం పూర్తి చేయడానికి అవసరమైన అదనపు టర్న్స్ ఆఫ్ రిఫరెన్స్ (టీవోఆర్) జారీలో కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ చేస్తున్న జాప్యంపై చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (సౌత్‌జోన్) ఆగ్రహం వ్యక్తం చేసింది. నెల లోపు టీవోఆర్‌ను జారీ చేయాలని సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. దీంతో యాదాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్ర నిర్మాణం వేగం పుంజుకోనున్నది. నల్లగొండ జిల్లా దామరచర్లలో 4000 మెగావాట్ల థర్మల్ విద్యుత్తు కేంద్రాన్ని రూ.34,500 కోట్ల వ్యయంతో తెలంగాణ జెన్‌కో నిర్మిస్తున్నది. 2017లోనే నిర్మాణపనులు ప్రారంభంకాగా.. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ జారీచేసిన పర్యావరణ అనుమతులను సవాల్ చేస్తూ ముంబైకి చెందిన కన్జర్వేషన్ యాక్షన్ ట్రస్ట్ అనే ఎన్జీవో చెన్నైలోని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని విచారించిన ఎన్జీటీ.. కేంద్రం ఇచ్చిన పర్యావరణ అనుమతులను 9 నెలలపాటు సస్పెండ్ చేస్తూ తిరిగి టీవోఆర్ జారీ చేయాలని ఆదేశించింది. టీవోఆర్ జారీలో కేంద్రం జాప్యం చేస్తుండటంతో తెలంగాణ జెన్‌కో తిరిగి ఎన్జీటీని ఆశ్రయించింది. ఆలస్యం కారణంగా నష్టాలు వస్తున్నాయని, నిర్మాణం మరింత భారంగా మారుతున్నదని, వెంటనే టీవోఆర్‌ను జారీచేసేలా ఆదేశించాలని కోరింది. అదనపు టీవోఆర్ జారీ చేయకుండా కావాలనే జాప్యం చేస్తున్న కేంద్ర పర్యావరణ, అటవీశాఖకు ఎన్జీటీ మొట్టికాయలు వేసింది. ఆ మంత్రిత్వశాఖలోని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. వడ్డీల రూపంలో తెలంగాణ జెన్‌కోకు తీవ్ర నష్టం కలుగుతున్నదని, రాష్ట్రప్రభుత్వం తమ ప్రాధాన్యం ప్రకారం వ్యవసాయం కోసం అధిక ధరకు బహిరంగ మార్కెట్‌లో విద్యుత్తును కొనుగోలు చేయాల్సి వస్తున్నదని జెన్‌కో తరపు న్యాయవాదులు అడ్వొకేట్ జనరల్ జే రాంచందర్‌రావు, వై రామారావు, వై సంకల్ప్ ఎన్జీటీ ఎదుట వాదించారు.

*ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ దాడిలో ధ్వంసమైన శరణార్థి శిబిరం*

# దాడులు ఆపే ప్రసక్తే లేదు

- కాల్పుల విరమణకు అంగీకరించం
- అలా చేస్తే హమాస్‌కు లొంగినట్టే
- ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహూ

టెల్ అవివ్/గాజా స్ట్రిప్, అక్టోబర్ 31: హమాస్‌తో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహూ స్పష్టం చేశారు. ఇరు పక్షాలు కాల్పులు విరమించాలని, యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ దేశాలు, పలు అంతర్జాతీయ సంస్థలు కోరుతున్న నేపథ్యంలో ఆయన స్పందించారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ గాజాలో కొనసాగుతున్న దాడులను ఆపేది లేదన్నారు. అలా చేస్తే హమాస్‌కు లొంగిపోయినట్టే అవుతుందని అన్నారు. కాల్పుల విరమణకు పిలుపునివ్వడం అంటే ఉగ్రవాదానికి, అనాగరికతకు లొంగిపోవడమేనని, ఇది జరుగదని స్పష్టం చేశారు.

### శరణార్థి శిబిరంపై దాడి.. 50 మందికిపైగా మృతి

ఉత్తరగాజాలోని శరణార్థి శిబిరంపై మంగళవారం ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక దాడిలో 50 మందికిపైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 150 మంది గాయపడ్డారు. గాజాలో ప్రజారోగ్య వ్యవస్థ కుప్పకూలే పరిస్థితి నెలకొన్నదని డబ్ల్యూహెచ్‌వో ఆందోళన వ్యక్తం చేసింది.

## 'మృత్యు'దారులు

*దేశంలో రోడ్డు ప్రమాదాలు లక్షల మంది ప్రాణాలను హరిస్తున్నాయి. గత ఏడాది దేశవ్యాప్తంగా 1.68 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 4.43 లక్షల మంది గాయాలపాలయ్యారు. కేంద్రం ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.*

గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో 1.68 లక్షల మంది మృతి

| | |
|---|---|
| 2022లో జరిగిన రోడ్డు ప్ర